www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 5 మార్చి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ఆటో డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి -పొదలకూరు :పట్టణంలోని ఆటో డ్రైవర్లకు సోమవారం పొదలకూరు ఎస్ఐ డి. రామకష్ణ ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. పట్టణ పరిధిలో ఎక్కడ పడితే అక్కడ ఆటోలను పార్కింగ్ చేయొద్దని, అతివేగం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటివి చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు.స్థానిక పంచాయతీ బస్టాండ్ లో దుకాణదారులతో మాట్లాడారు. తమకు కేటాయించిన మార్జిన్ దాటి ముందుకు రావద్దని సూచించారు. దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుందన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ రామకృష్ణ

మత్స్యకారేతర ప్యాకేజీ బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : గడిచిన 15 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న మత్స్యకారేతర ప్యాకేజీ బకాయి రూ.18,050 ప్రభుత్వం తక్షణమే అందజేయాలని సిపిఎం ముత్తుకూరు మండలం కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ముత్తుకూరు సిపిఎం కార్యాల యం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు పెండింగ్‌లో ఉన్న మత్స్య కారే తరప్యాకేజీ బ్యాలెన్స్ రూ.18050 వెంటనే ఇవ్వాలని, పరిశ్రమల కాలుష్యానికి గురైన మండల ప్రజానీకానికి, కుటుంబానికి 25 కేజీల బియ్యం, రూ. 3000లు ప్రతినెలా చెల్లించాలన్నారు. అదాని కష్ణ పట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను యథావిధిగా కొనసాగించాలని నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ముత్తుకూరు తహశీల్దార్‌ను కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ ముత్తుకూరు మండలంలో గత 15 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న మత్స్యకారేతర ప్యాకేజీ బ్యాలెన్స్ వెంటనే ఇవ్వాలన్నారు. ప్రతి కుటుంబానికి నెలకు 25 కేజీల బియ్యం రూ. 3 వేల చొప్పున గతంలో అగ్రిమెంటు ప్రకారం పరిశ్రమల యాజమాన్యాలు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో కష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ కొనసాగించాలన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు పట్టపు జయరామయ్య, ఎస్కే మస్తాన్సా , దుంపల ఏడుకొండలు, షేక్ సలాం, బి మోహన్ రావు , మన్నే పద్మమ్మ ,షేక్ నజీర్ భాష ,ఉమమ్మ ఉన్నారు.

నిరసన ర్యాలీ చేపట్టిన మత్స్యకారులు , సిపిఎం నాయకులు

రూ.1.81 కోట్ల నగదు సీజ్

పోలీసుల ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా రవాణా శాఖాధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నారాయణ విద్యా సంస్థలకు సంబంధం ఉన్న వారి నివాసాల్లో సోదాలు నిర్వహించి అనధికారంగా ఉన్న రూ.1.81 కోట్ల నగదును సీజ్ చేశామని ఎస్పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ఎస్పి కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా రవాణా శాఖ అధికారి బి. చందర్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎస్పి మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థలకు సంబంధించిన వాహనాల రిజిస్ట్రే షన్‌లో ఫోర్జరీ పత్రాలు సమర్పించి, ప్రభుత్వానికి న్యాయంగా జిఎస్‌టి రూపంలో చెల్లించాల్సిన మొత్తం నుంచి రాయితీ పొందు తున్నా రంటూ ఈ నెల 2న బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు.ఆ మేరకు కేసు నమోదు చేశామన్నారు. పలువురి నివాసాల్లో తనిఖీలు చేపట్టామన్నారు. తమ విచారణలో నారాయణ విద్యా సంస్థలకు ఎన్- స్పైరా మేనేజ్ మెంట్ సర్వీసెస్ అనే మరో సంస్థ కాంట్రాక్ట్ పద్ధతిని వివిధ సేవలను అందిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ ఎన్- స్పైరా సంస్థ కమిటీ ప్రెసిడెంట్‌గా పునీత్ కొత్తపా, వైస్ ప్రెసిడెంట్‌గా వి.పి.ఎన్.ఆర్ ప్రసాద్, కార్యదర్శిగా శ్రీనాథ్, జాయింట్ సెక్ర టరీగా పొంగూరు సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా రావూరు సాంబశివరావు, ఎంసి సభ్యులుగా పొంగూరు శరణి, ఎద్దలపూడి వినయ్ కుమార్‌లవ్యవహరిస్తున్నారన్నారు.జిఎస్‌టి పోర్టల్‌లో ఎన్-స్పైరా ప్రయివేట్ కంపెనీ పొందుపరిచిన వివరాలను పరిశీలించగా నగరంలోని హరినాథపురం నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. పునీత్ కొత్తపా ఎన్-స్పైరా సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా, నారాయణ ఎడ్యుకేషనల్ కమిటీలో ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ క్రమంలో గత ఏడాది ఎన్ స్పైరా సంస్థ 92 వాహ నాల కొనుగోలుకు ఇన్ వాయిస్ తీసుకుని, నకిలీ పత్రాలతో ఆ 92 వాహనాలను నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో రిజిస్ట్రే షన్ చేసినట్లు విచారణలో నిర్ధారణ అయిందన్నారు. నిజానికి 92 వాహనాలు ఎన్ స్పైరా సంస్థ పేరుతో రిజిస్టర్ కావాలని, అయితే రిజిస్ట్రేషన్ ఛార్జీల రాయితీ కోసం నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ఫోర్జరీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ తతంగం పూర్తి చేశారన్నారు. ఈ విధంగా వాహనాలను రిజిస్ట్రేషన్ చేయడం వల్ల రవాణా శాఖ రూ.కోటి 12 లక్షల ఆదాయాన్ని కోల్పోయిం దన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా రవాణా శాఖ అధికారులు బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి విచారించి నగదు సీజ్ చేశామన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి చందర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో చోటు చేసుకున్న అవకతవకలపై న్నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఎన్ స్పైరా సంస్థలకు నోటీసులు జారీ చేసి వివరణ కోరామన్నారు. వివరణ సరిగా లేకపోతే తదుపరి చర్యల్లో భాగంగా ఆ వాహనాలను సీజ్ చేస్తామన్నారు. అడిషినల్ ఎస్పి సిహెచ్. సౌజన్య, నగర, రూరల్ డిఎస్‌పిలు శ్రీనివాసులరెడ్డి, వీరాం జనేయులు ఉన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

విధి నిర్వహణలో అప్రమత్తం

ప్రజాశక్తి-నెల్లూరు : విధి నిర్వహణలో విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆ శాఖ జిల్లా జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ పేర్కొన్నారు. స్థానిక విద్యుత్ భవన్ ఆవరణంలోని స్కాడా బిల్డింగ్ లో లైన్ మ్యాన్ దినోత్సవ వేడుకలను నగర ఏఈ ఏ.సోమశేఖర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో అట్టహాసంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా వి.విజయన్ పాల్గొన్నారు.పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సంస్థ కు ఓ- ఎమ్ (ఆపరేషన్-మెయింటనెన్సు) సిబ్బంది పిల్లర్ లాంటి వాళ్లు కొనియాడారు. ప్రతి సంవత్సరం జాతీయ భద్రతా వారోత్స వాలలో భాగంగా మార్చి 4న లైన్ మ్యాన్ దినోత్సవం గా పరిగణించబడుతుంది అని తెలిపారు. విద్యుత్ సిబ్బంది ఉద్యోగం చాల జాగ్రత్తగా చేయాలని ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. అనంతరం నగర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోమశేఖర రెడ్డి మాట్లాడుతూ ఈ లైన్ మ్యాన్ దివాస్ కార్యక్రమం చేయడం చాలా అదష్టం గా భావిస్తున్నట్లు తెలిపారు.జి. ఐ. ఎస్. సర్వే చాలా త్వరగా పూర్తిచేసిన అధికారులకు మరియు సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.11 సెక్షన్ లలో ఒక్కొక సెక్షన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఒకరికి ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్, మధుసూదన్ రెడ్డి , కిరణ్ ఉన్నారు.

మాట్లాడుతున్న వి విజయన్

మొక్కలు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ అభ్యర్థన మేరకు శాఖవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న సంగా మహేంద్ర వివిధ రకాలైన 30 పూల మొక్కలు, పండ్ల మొక్కలు,30 పూల కుండీలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మహేంద్రను అభి నందించారు. వారి మిత్రులైన చలంచర్ల సుబ్బారావు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' అర్జీలకు సత్వర పరిష్కారం

కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు : జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలను సత్వరమే పరిష్కరించి పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డిఆర్‌ఒ లవన్న, జెడ్‌పి సిఇఒ కన్నమ నాయుడు, డిపిఒ సుస్మితతో కలిసి జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను కలెక్టర్ స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధి కారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక గా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసు కోవాలని సూచించారు. డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి, డిఎంహెచ్‌ఓ పెంచలయ్య, ఇరిగేషన్, విద్యుత్ శాఖల ఎస్ఈలు కష్ణమోహన్, విజయన్, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, హౌసింగ్,మెప్మా ఐసిడిఎస్ పిడిలు నాగరాజు,రవీంద్ర, హేనా సుజన్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారులు వెంకటయ్య, రమేష్ ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -ఉలవపాడు :మండల తహశీల్దార్‌గా ఎ.వి.పి చంద్రారెడ్డి సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన కె రవిబాబు కందుకూరు సబ్ కలెక్టర్ వారి కార్యాలయం డిఇఒగా బదిలీ అయ్యారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చంద్రారెడ్డి ఉలవపాడు తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

చంద్రారెడ్డి

ఎంఎల్ఎ బుర్రాకు అభినందనలు తెలుపుతున్న నాయకులు

ఎంఎల్ఎ 'బుర్రా'కు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను సోమవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉలవపాడు మండలం చాకిచర్ల గ్రామం ఎంపిటిసి రాజు, మాజీ సర్పంచ్ అవుల జయరాం, గ్రామ పార్టీ అధ్యక్షులు సోమయ్య, బాబు, తిరుపతి, ముత్యాలు, రమణయ్య, వెంకటేశ్వర్లు, హరి బాబు, రవీంద్ర,సుబ్బయ్య ఉన్నారు.

నేరాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : నేరాలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకొంటామని ఇందుకూరుపేట ఎన్ ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాసులు హెచ్చరించారు. సోమ వారం మండలంలో ఆకస్మి కదాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎస్ఇబి నేరాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా కేసులు న మోదు చేస్తామన్నారు. ఇటువంటి నేరా లకు పాల్పడుతున్న వారి గురించి సమాచారం 9440902526 నంబర్ కు ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు కోరారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ ఎస్. బాబు, సతీష్, ఇందుకూరుపేట స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లించాలి : సిఐటియు

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు జి శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని సాలిపేట ఎస్‌టి కాలనీ నిర్వాసితులకు 2013 చట్టం ఆధారంగా నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గిరిజన కాలనీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో గిరిజనులు తమ సమస్యలను వివరించారు. తమకు ఇప్పటివరకు ఎలాంటి ప్యాకేజీ రాలేదని తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోర్టు నిర్మాణంలో భాగంగా రైల్వే లైన్ ఏర్పాటుకు ఇళ్లను కాళీ చేస్తామని అధికారులు చెబుతున్నారన్నారు. కాళీ చేయటానికి ముందుగానే నిర్వాసితులకు చెల్లించాల్సిన ప్యాకేజీలు చెల్లించే చెల్లించిన తర్వాత నిర్మాణం చేపట్టాలన్నారు. అధికారులు అలా కాకుండా ముందు నిర్మాణం ఆ తర్వాత నష్టపరిహారం చెల్లింపు అనే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని దీనివల్ల నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దీనికి కర్లపాలెం గ్రామస్తుల సమస్య ఒక ఉదాహరణ అని ఆయన తెలిపారు. సాలి పేట ఎస్టీ కాలనీ గిరిజనులకు వెంటనే రావాల్సిన ప్యాకేజీని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే ఇళ్ల స్థలాలు చూపించి, ఇండ్లు ఖాళీ చేయించాలని, ఇంటి నిర్మాణం కోసం ఇవ్వాల్సిన ప్యాకేజీని వెంటనే ఇవ్వాలని, కార్మిక కుటుంబాలకు ఇంటికొక ఉద్యోగం 20 సంవత్సరాల పాటు ఐదు వేల రూపాయలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని , కరువు భతి తక్షణం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.కాలనీవాసులు చే వూరు స్వామి, చెందేటి మస్తాన్ రావు, బాపట్ల కాలేషా, కిషోర్ బాబు, దాసరి వెంకటేష్, పోకూరి శ్రీను, రావూరి శేషయ్య మానికల చెంచమ్మ, ఇంద్రగంటి కల్పన, మంజుల, కళ్యాణి, బేబీ కీర్తి పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

రామాయపట్నం పోర్టు నిర్వాసిత గ్రామం సాలిపేట ఎస్‌టి కాలనీలో నివాసముంటున్న వారందరికీ ప్యాకేజీ అమలు చేయాలని సోమవారం స్పందన కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ జి విద్యాధరికి సాలిపేట గిరిజనులు వినతి పత్రం అందజేశారు. కాలనీలో 102 మంది ఎసీ, ఎస్టీ ,బీసీలు నివాసం ఉన్నారని ఇందులో 84 మందికి మాత్రమే ప్యాకేజీ ఇస్తామని లిస్టులో చేర్చారని, ఇంకా మిగిలిపోయిన కూడా సర్వే చేసి లిస్టులో చేర్చి ప్యాకేజ్ ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనికి సబ్ కలెక్టర్ స్పందిస్తూ వెంటనే వారిని కూడా లిస్టులో చేర్చి గిరిజనులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. చనిపోయిన వారి స్థానంలో వారి బంధువులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. సబ్ కలెక్టర్ ను కలిసిన వారిలో కర్లపాలెం సర్పంచ్ చాపల రమణయ్య, చాపల మీర య్య, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఎస్ఎ.గౌస్, జివిబి కుమార్, కాలనీ వాసులు చేవూరి స్వామి బాపట్ల కాలేషా, చెందేటి మస్తాన్ రావు, జీవన్ బాబు రావూరి శేషయ్య మానికల చెంచమ్మ దాసరి వెంకటేష్ పాల్గొన్నారు.

కందుకూరులో...

ఫీజు బకాయిలు చెల్లించాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం విద్యాదీవెన, వసతి దీవెన పేర్లతో విద్యార్థులు చదువుతున్న కళాశాలల యాజమాన్యానికి అందజేస్తున్న నిధులు బకాయిలున్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమ వారం 'స్పందన'లో పిడిఎస్‌యు నాయకులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అంద జేశారు. జిల్లా అధ్యక్షులు ఎం సునీల్ సమస్యను వివరించారు. జిల్లా పాధ్యక్షులు ఎస్‌కె .షారుఖ్. జిల్లా కమిటీ సభ్యులు చరణ్. సాహు వసమ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలక సంఘ కార్యాలయములో సోమ వారం నిర్వహించిన స్పందన,డయల్ యువర్ కమిషనర్ కార్య కమానికి నాలుగు అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ కె.వి.క్రిష్ణారెడ్డి తెలిపారు అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. పురపాలక సంఘం పరిధిలో పారిశు ధ్యం, తదితర సమస్యల పరిష్కారం కోసం 9177700267 నెంబర్‌కు ఫోన్‌కు సంప్రదించాలని సూచించారు.

కందుకూరులో..

శాంతిభద్రతలపై అసత్యాలను నమ్మొద్దు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో శాంతిభద్రతల విషయంలో అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మఒద్దని, టిడిపి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమదృష్టితో ప్రాధాన్యత ఉంటుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు.టిడిపి పిలుపు మేరకు శంఖారావం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య సోమవారం సాయంత్రం పట్టణంలోని వాసవి నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. టిడిపి మహిళా నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనగా వాసవి నగర్ మహిళలు టిడిపికి మద్దతు పలుకుతూ ప్రచారంలో పాల్గొన్నారు.ఆర్యవైశ్యులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించింది టిడిపియేనని సౌజన్య పేర్కొన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, వార్డు మహిళా నాయకులు, పట్టణ మహిళా కమిటీ నాయకులు కొత్తూరు వెంకట సుధాకర్, కోటా కిషోర్, పోకూరి వెంకటేశ్వర్లు, దర్శి ఉమామహేశ్వరరావు, ఎం ఉమామహేశ్వరరావు, పబ్బిశెట్టి రాజా, కంకణాల వెంకటేశ్వర్లు, మురారి శెట్టి సుధీర్, మురారి శెట్టి బాలాజీ, మోదడుగు శ్రీను, వేముల సుధాకర్, మురారిశెట్టి చిన్నికష్ణ బొమ్మిశెట్టి శ్రీనివాసులు ఉన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఇంటూరి సౌజన్య

వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగి 30 ఏళ్ల పూర్తయిన సందర్భంగా అంబేద్కర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్స్ బిస్కెట్స్ పంపిణీ చేశారు.

కందుకూరు అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - లింగసముద్రం

కందుకూరు నియోజవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, మానుగుంట మహీధర్‌రెడ్డి అండదండలతో ఆలోచనలతో పనిచేస్తానని నియోజకవర్గం ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ తెలిపారు. కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమించిన తర్వాత తొలిసారి లింగసముద్రంలో పరిచయ కార్యక్రయం ఏర్పాటు చేశారు. మధుసూదన్ యాదవ్ రాకతో భారీ ఏర్పాట్లు చేసి స్వాగతం పలికారు. తొలుత కోటయ్య సమాధి సెంటర్‌లోని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాలర్పించారు. అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి వేముల అంజయ్య కళ్యాణ పండపం చేరుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. ఈ నియోజకవర్గంలో 10 ఏళ్ల కిందట సేవా కార్యక్రమాల ద్వారా రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. అప్పుడున్న పరిస్థితుల వల్ల తాను ఇక్కడ నుంచి అధిష్టానం నిర్ణయం మేరకు కనిగిరి వెళ్లినట్లు తెలిపారు. పార్టీ అధ్యక్షులు నిర్ణయం మేరకు కందుకూరుకు వచ్చినట్లు తెలిపారు. కలిసికట్టుగా పనిచేసి త్వరలో జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపిపి పెన్నా కృష్ణయ్య,వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరు పతిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి,సర్పంచ్‌లు వంటేల శ్రీనివాసులు, డబ్బుగొట్టు మల్లిఖార్జున,కొలికి లక్ష్మినరసింహం, పామూరు జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య,వైసిపి జిల్లా కార్యదర్శి గంగసాని హుస్సేన్‌రెడ్డి,వైసిపి నాయకులు గణేశం గంగిరెడ్డి,షేక్ రఫి,నోటి వెంకటేశ్వరరెడ్డి ,మాచేపల్లి మాల్యాద్రి, వంకాయనపాటి వెంకటేశ్వర్లు, ఎందోటి మాల్యాద్రి,అల్లం రాజేష్, గొర్రెపాటి చెంచురామయ్య,కిలారి సురేంద్ర,సూరం కొండారెడ్డి,మల్లెబోయిన వెంకటేశ్వర్లు, రాచగర్ల దర్గాబాబు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ బుర్రా మధుసూదన్ యాదవ్

బిసి సదస్సుకు తరలిరండి : టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి ఆధ్వర్యంలో నేడు జరిగే జయహో బిసి బహిరంగ సభకు బిసి సోదరులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, ఇతర నాయకులు పిలుపునిచ్చారు. జయహో పిసి బహిరంగసభను విజయవంతం చేసేందుకు కందుకూరులోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బిసి నేతలు సోమవారం సమావేశమై చర్చించారు. వారు మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా స్థలంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు , జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జయహో బిసి బిసి బహిరంగ సభ జరుగుతుందన్నారు. వెనుకబడిన బడుగు బలహీన వర్గాల బీసీ ల కోసం బిసిడిక్లరేషన్, బిసి లకు ప్రత్యేక రక్షణ చట్టం, ఇతర విషయాలపై ప్రకటన చేస్తారని చెప్పారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన కష్ణ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, బీసీ నాయకులు మహర్షి శ్రీను, గుమ్మ శివ, పోలుబోయిన శీను, మధిర మధు, రమణయ్య, ముచ్చు ఓంకార్, పాకల మల్లికార్జున, పాకల మాల్యాద్రి, కొచ్చర్ల వెంకటేశ్వర్లు, కొత్తకోట మాలాద్రి ఉన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని బ్రాహ్మణపల్లిలో మేకపాటి నివాసంలో సోమవారం మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను నిర్వాహకులు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 8వ తేదీ ఉదయం 5గంటలకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, గణపతిపూజ కార్యక్రమాలతో కార్యక్రమాలు మొదలవుతాయని, అర్ధరాత్రి 12గంటలకు లింగోద్భవ పూజలు, తెల్లవారుజామున 2గంటలకు శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎకు వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నదాన కార్యక్రమానికి తమసొంత నిధులు రూ.2లక్షలు అందజేశారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన తిరునాళ్లతిప్ప వద్దనున్న దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానానికి వేలాదిమంది భక్తులు వచ్చే అవకాశమున్నందున వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మున్సిపల్, పోలీస్, ఇతరశాఖల అధికారుల సహాయ సహకారాలు పొంది కార్యక్రమానికి విజయవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు.

బిసి సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-సీతారామపురం

మంగళగిరిలోని నాగార్జున యూనివర్సిటీలో 5వ తేదీన మంగళవారం నిర్వహించే బిసి డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని కుమ్మరి శాలివాహన సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు ఆలూరి వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర బిసిసెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగే బిసి జయహో డిక్లరేషన్ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో పాటు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కావున బిసి కుల సంఘాలతో పాటు జిల్లాలోని కుమ్మరి శాలివాహన సంఘ సోదరులు హాజరుకావాలని ఆయన కోరారు.

వెంకటసుబ్బయ్యకు అభినందనలు

ప్రజాశక్తి-అనంతసాగరం

టిడిపి యాప్ యాక్టివ్‌గా వినియోగిస్తూ పార్టీ కోసం నిరంతరం సైనికుడిగా శ్రమిస్తున్న టిడిపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి సుంకర వెంకటసుబ్బయ్యకు జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు ప్రత్యేక హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రతిరోజు పార్టీకి సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు చేరువయ్యేలా మన టిడిపి యాప్ ద్వారా అవగాహన కల్పిస్తూ 10వేల పాయింట్లు సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. మీ కృషిని తెలుగుదేశం పార్టీ గుర్తుపెట్టుకుంటుందని, ఇకముందు కూడా యాప్ వినియోగంలో అందరికీ స్ఫూర్తిగా నిలవాలని మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ లేఖలో పేర్కొన్నారు. మండల టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి సుంకర వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గొప్ప మార్పు కోసమే మన వద్ద డిజిటల్ అస్త్రం మన టిడిపి యాప్ టిడిపి కోసం మన టిడిపి యాప్ వినియోగించడం, అందరూ వినియోగించడం మన బాధ్యత ఆయన వివరించారు.

టిడిపి కండువాలు కప్పుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ 31వ వార్డు మాజీ కౌన్సిలర్ దామా కుసుమకుమారి, మాజీ పార్లమెంట్ కార్యదర్శి దామా మాల్యాద్రినాయుడు ఆధ్వర్యంలో 31వ వార్డు నుండి బడుగు బలహీన వర్గాలకు చెందిన 25కుటుంబాలు సోమవారం టిడిపి చేరాయి. కావలి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తనకు మద్దతు తెలియజేసిన ప్రతిఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ రైతు విభాగం నాయకులు జక్కంపూడి తిరుమలరావు, దార్ల మాధవి, పార్లమెంటు కార్యదర్శి మంచాల ప్రసాద్, వార్డు అధ్యక్షుడు మక్కిన హరి, వార్డు ప్రధాన కార్యదర్శి మద్దసాని మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ బాలాజీ నాయక్

సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆత్మకూరు, అనుమసముద్రంపేట, అనంతసాగరం, చేజర్ల, సంగం, కలిగిరి మండలాలకు సంబంధించిన సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామస్థాయిలో భారతీయ ప్రమాణాలను పెంపొందించే అంశంపై అవగాహన కల్పించుటకు వర్క్‌షాప్ నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లో అవసరమైన వస్తువులు కొనుగోలు చేయనప్పుడు అవి భారతీయ ప్రమాణాల ప్రకారం ఉన్నాయా.. లేవా.. అని చూసుకున్న వలెనని నాణ్యమైన వస్తువులు మాత్రమే కొనుగోలు చేసుకున్న వాళ్లను వక్తలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎపిఎస్ఐఆర్‌డి అబ్జర్వర్ జి.రాజ్యలక్ష్మి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ (బిఐఎస్) ఎ వై శివ జిల్లా ట్రైనింగ్ మేనేజర్ రాంబాబు ఎస్‌పిసి విజయవాడ బ్రాంచ్ టి రమణయ్య డిఎల్‌డిఒ బాలాజీ నాయక్ ఎంపిడిఒ టి ఉషారాణి ఇఒపిఆర్‌డి కె శ్రీనివాసరావు పరిపాలన అధికారి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

పంచాయతీ సర్పంచులకు కార్యదర్శులకు ఆత్మకూరులో ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు రెవెన్యూ కార్యాలయ ఆవరణలో మండల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు 17 పంచాయతీలకు విడుదలైన నిధులు నిర్వహణ వినియోగం, పలు అంశాలపై అవగాహన శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణ ఉదయం 9 నుంచి 1గంట వరకు శిక్షణ జరుగుతుందన్నారు. ప్రతిఒక్క సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు తప్పక పాల్గొనాలన్నారు.

రెండోరోజు ఇంటింటికి 'పల్స్‌పోలియో'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని పల్స్ పోలియో కార్యక్రమం రెండవ రోజు సోమవారం మహిమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనూష ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేశారు. మండలంలోని గ్రామాలలో సర్వే చేసి 64 మందికి పోలియో చుక్కలు వేశారు. 99.82శాతం పల్స్ పోలియో పూర్తి చేసినట్లు డాక్టర్ అనూష తెలియజేశారు. తొలి రోజు 5225 మందికి గానూ 5152 మందికి పోలియో చుక్కలు వేసి 98.6శాతం వేసినట్లు డాక్టర్ అనూష తెలియజేశారు. వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్ జిలాని ఉన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : పల్స్ పోలియో కార్యక్రమంలో రెండోరోజు ఆరోగ్య సిబ్బంది చేస్తున్న గృహ సందర్శనను గండిపాళెం పిహెచ్‌సి వైద్యులు శివ కల్యాణ పరిశీలించారు. సోమవారం మండల పరిధిలోని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పల్స్ పోలియో రెండోరోజులో భాగంగా 6854 గృహాలను సందర్శించి 94మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని మొత్తం 0-5 సంవత్సరాల పిల్లలు 3605 మంది గానూ 3648 మందికి పోలియో చుక్కలు వేసి ఇప్పటివరకు 101శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలియజేశారు. మిగిలిన గృహాలను పల్స్ పోలియో టీములు రేపు సందర్శించి మిగిలిన వారికి ఎవరికైనా కొత్తగా వచ్చిన వారికి పోలియో చుక్కలు వేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులు అంగన్‌వాడీ సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : ఇంటింటికి ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు 0-5 సంవత్సరాలలోపు చిన్నారులు ఇంటింటికి తిరిగి గుర్తించి పల్స్ పోలియో చుక్కలు వేశామని మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో 13,441 గృహాలు గానూ 1081 గృహాలను సందర్శించినట్లు ఆయన తెలిపారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు 4012 చిన్నారులకు గానూ 3వేల మందికిపైగా పోలియో చుక్కలు వేశామని 70శాతం పూర్తి అయిందన్నారు. మంగళవారం సిబ్బంది పల్స్ పోలియో చుక్కల వేసి వందశాతం పూర్తి చేస్తామని వివరించారు.

కంప్యూటర్ ఆపరేటర్ల నిరసన

ప్రజాశక్తి-సంగంలోని ఉపాధి హామీ పథకం కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు నిరసన చేపట్టారు. ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఎన్నోఏళ్ల నుండి కష్టపడుతున్న తమకు గ్రేడ్ ఫిక్స్ చేయడం, కేడర్ ఫిక్స్ చేయడంలో అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగానే తమకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వం తమన్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ పరిష్కరించకుంటే భవిష్యత్తులో సమ్మెలోకి వెళతామన్నారు.

నిరసన చేపడుతున్న కంప్యూటర్ ఆపరేటర్లు

కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సంఘం జిల్లా ట్రెజరీ కృష్ణార్జున, జిల్లా మెంబర్ సురేష్, సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కావలి

సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్ సేవలు వినియోగించుకోవాలని కావలి లోక్ ఆదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేకుండా అప్పీలు లేని అంతిమ తీర్పును లోక్ అదాలత్‌లో ఇవ్వడం జరుగుతుందన్నారు. కావలి సబ్‌కోర్టు ఆవరణలో న్యాయమూర్తుల ఆధ్వర్యంలో రాజీలు ద్వారా పరిష్కారం మార్గం దొరుకుతుందన్నారు. ఉచిత న్యాయ సలహాలు న్యాయ సహాయం నిరుపేదలకు అందజేస్తారని తెలిపారు. సత్వర న్యాయం కోసం కక్షిదారులు నిరుపేదలు దానిని వినియోగించుకోవాలన్నారు.

వలంటీర్ల ఆత్మీయ సమావేశం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రతాప్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసంలో సోమవారం అల్లూరు మండల పరిధిలోని, వైసిపి నాయకులు, పంచాయతీ సర్పంచులు, వలంటీర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు మాట్లాడుతూ కావలిలో ఎంఎల్ఎను రాబోయే ఎన్నికల్లో మళ్లీ తిరిగి ఎంఎల్ఎగా గెలిపించి, మంత్రిగా కేబినెట్లో స్థానం కల్పించుకోవాలని ఆ విధంగా ప్రతి ఒక్కరూ, ప్రతిఒక్క వలంటీర్ తమవంతు కృషిని చేయాలని పిలుపునిచ్చారు. వలంటీర్లు అందరూ తమకు ఉద్యోగాలు ఇచ్చి 50 గృహాలతో తమకు ముడిపడిన అనుబంధాన్ని తెలియజేసుకుంటూ తమ బతుకులకు ఒక అర్థాన్ని ఇచ్చి ఒక భవిష్యత్తును కల్పించిన ముఖ్యమంత్రి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునే దానికి తమకు ఈ అవకాశాన్ని కల్పించిన ఎంఎల్ఎ రామిరెడ్డిని మళ్లీ తిరిగి ఎంఎల్ఎగా గెలిపించుకునే దానికి తమవంతు కృషి చేస్తామన్నారు. అల్లూరు స్థాయిలో 5వేలకు పైగా మెజారిటీని సంపాదించేందుకు ప్రతిఒక్క వలంటీర్ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అల్లూరు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుకన్యకు అభినందనలు తెలియజేస్తున్న పోలీసులు

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి

అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎపిపి సుకన్యకు కోర్టు సిబ్బంది, కానిస్టేబుల్ అభినందనలు తెలిపారు. సోమవారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎపిపి) సుకన్యకు అరుదైన గౌరవం లభించడంపై స్థానిక కోర్టు సిబ్బంది కానిస్టేబుల్ ఆమెకు అభినందనలు తెలిపి ఆమెతో కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినందుకు గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్ సదస్సులో ప్రశంసాపత్రం అందజేశారు. అందుకు స్థానిక కోర్టు సిబ్బంది, కానిస్టేబుల్స్ ఆమెకు అభినందనలు తెలిపినట్లు సిబ్బంది తెలిపారు.

పోతుగంటి అలేఖ్య నియామకం

ప్రజాశక్తి-కావలి

టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా కావలి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య నియమితులయ్యారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆమెను ఎంపిక చేశారు. ఎన్నికైన పోతుగంటి అలేఖ్యకు కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలతో అభివృద్ధి

ప్రజాశక్తి-సీతారామపురం

రాష్ట్రంలోని పేద ప్రజలు ప్రభుత్వ పథకాలతో అభివృద్ధి చెందుతున్నారని, సంతోషంగా ఉన్నారని మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరు రాజు తెలిపారు. సోమవారం సీతారామపురంలోని పి సి అల్లూరు రాజు నివాసంలో మండలంలోని వైసిపి కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయనను మరోసారి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిస్తాయన్నారు. ఆయన చేసిన ప్రతీపని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని నియమించడం శుభ పరిణామమని జిల్లా మొత్తం విజయసాయిరెడ్డికి అనుచర వర్గం ఉందని తద్వారా వైసిపి విజయం నల్లేరుపై నడకల సునాయాసంగా అవుతుందన్నారు. విజయసాయి రెడ్డిని ఎంపి అభ్యర్థిగా నియమించడంపై సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నామన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపి విజయానికి ప్రణాళికలను రూపొందించడానికి కార్యకర్తలతో చర్చించామన్నారు. కార్యక్రమంలో వైసిపి మాజీ కన్వీనర్ పానెం రమణయ్య, మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరుపతయ్య, మాజీ సర్పంచ్ రేనాటి సుధాకర్ నాయుడు, వైసిపి నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కల్లూరి రాజారెడ్డి, మండల యూత్ నాయకుడు బేరి భాస్కర్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు అబ్బిరెడ్డి, మౌలాలి, పీరా, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

యువత మానసిక ఒత్తిళ్లకు గురికావద్దు

ప్రజాశక్తి-కోవూరు

ప్రస్తుతం సమాజంలో విద్యార్థులు నిరంతర వివిధ ఒత్తిళ్లకు లోనవుతున్నారని, మితిమీరిన పోటీ వాతావరణం వలన విద్యార్థినీ, విద్యార్థులు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదని డాక్టర్ సహజ అన్నారు. కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో సోమవారం ఉమెన్ ప్రొటెక్షన్ సెల్, బీసీసీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థులకు హార్మోన్ల సమతుల్యం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిళ్లకు లోనైన సందర్భంలో ఈ కారణంగా వారికి ఆరోగ్య సమస్యలు అధికమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. విద్యార్థులు మానసిక ప్రశాంతత కోసం ధ్యానం, యోగా, శారీరక వ్యాయామం, నిద్ర. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కారణంగా టెస్టో స్టెరాన్, ఈస్ట్రోజన్ హార్మోన్లలో అపమతుల్యతను అరికట్టి సంపూర్ణ ఆరోగ్య పొందగలదని వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కెజ సందీప్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి ఇటువంటి సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, సెక్రటరీ ఎన్. సుధాకర్రెడ్డి. కళాశాల ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె.విజయ, ఐసీసీ విభాగాధిపతి డాక్టర్ చక్రపాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ సహజ

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరంగా మారిందని, ఆరోగ్యశ్రీ సేవల కిందకు రాని శారీరక రుగ్మతలకు ఈ పథకం ఆపన్నహస్తంలా నిలుస్తుందని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. సోమవారం బ్రాహ్మణపల్లిలోని తమ నివాసంలో మండలం సింగనపల్లికి చెందిన అనుమాలగుత్తి వెంకటయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ.1.20 లక్షల చెక్కును వైసిపి నాయకులు, ప్రజాప్రతనిధులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువ ఉండి వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న ఎంతోమంది నిరుపేదలకు ఈ పథం ఆదుకుని వారి ప్రాణాలను కాపాడిందన్నారు. అనుమాలగుత్తి వెంకటయ్యకు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని నాయకులు తమ దృష్టికి తీసుకురావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయించామన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

రోడ్డు నిర్మాణానికి పూజ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలెం గ్రామంలో సోమవారం సిమెంటు రోడ్డును విశ్వనాథరావుపేట పంచాయతీ సర్పంచ్ గండూరి మంజుల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గండూరు మంజుల మాట్లాడుతూ విశ్వనాథరావుపేట పంచాయతీలో రామస్వామి పాలెంలో పెండింగ్‌లో ఉన్న సిమెంటు రోడ్డు పనులను ప్రారంభించామని విశ్వనాథరావుపేట, కొత్తూరు, రామస్వామిపాలెం, ఇందిర కాలనీ, ఇబ్రహీంపేట ప్రాంతాల్లో పెండింగ్ వర్కులు పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గండూరి శ్రీనివాసులు, ఎంపిటిసి ఎకె సుందరరాజ్, విశ్వనాథరావుపేట పంచాయతీ ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులున్నారు.

ఆరో తరగతి అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరిలోని ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశం పొందడానికి సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసిందని, దాని ప్రకారం పాఠశాలలో ఆరో తరగతిలో చేర్చడానికి ముందుగా చేసుకోవాలని దరఖాస్తు ప్రక్రియ 2/03/2024 నుండి 31/3/2024 వరకు జరుగుతుందని దరకు చేసుకున్న వారికి 21/4/2024 24న పాఠశాలలో ప్రవేశ పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాస్ తెలియజేశారు. ఎన్నో వసతులు సిబిఎస్ఇ విద్యను మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తును ఆన్‌లైన్‌లో గానీ ఆ పాఠశాల సంబంధిత సర్టిఫికెట్లు ఇచ్చి స్కేన్ చేసుకోవచ్చని దరఖాస్తు ఫీజు ఒసి, బిసిలకు రూ.150, ఎస్‌సి, ఎస్‌టిలకు రూ.75 మాత్రమే అని, మండలంలోని విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రకటనలో మీడియాకు తెలియజేశారు.

రామనాయుడు కుటుంబానికి సోమిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని సిద్ధన కొండూరు గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు, వింజమూరు సమితి అధ్యక్షులు జొన్నలగడ్డ రామ నాయుడు ఆరోగ్యం బాగా లేక చనిపోయిన కారణంగా ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కలిగిరి మండల టిడిపి అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి, పలువురు టిడిపి నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో కల్లూరి చంద్రమౌళి, అంకిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వం - ప్రయివేటు మధ్య వివక్ష తగునా.?

ప్రజాశక్తి-కావలి

ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయుల డ్యూటీలపై విద్యాశాఖ ఉన్నతాధికారులు వివక్ష చూపడం సరికాదని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనకు ఆటంకం అవుతుందని సాకుపెట్టి, ఇంటర్మీడియట్ పరీక్షలకు ఇన్విజిలేటర్‌లుగా వెళ్లాల్సిన ఉపాధ్యా యులను ఆపివేశారు. కానీ వారికి బదులుగా ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులను, సిబ్బందిని ఇంటర్మీడియట్ పరీక్షలకు ఇన్విజిలేటర్లు గా పంపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనకు ఆటంకం ఏర్పడితే, మరి ప్రయివేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల బోధనకు ఆటంకం ఏర్పడదా.. అని ప్రశ్నలు ఎదురువుతున్నాయి. అదీగాక ప్రయివేట్ కళాశాలల విద్యార్థులు (జంబ్లింగ్) పరీక్ష రాసే సెంటర్‌లకు పరీక్ష కేంద్రం లేని ప్రయివేట్ కళాశాల సిబ్బంది ఇన్విజిలేటర్‌లుగా వెళితే అక్కడ వారి విద్యార్థులు పరీక్ష రాస్తుంటారు కాబట్టి కాపీయింగ్ జరిగే అవకాశముంది. ఇలా ప్రభుత్వ, ప్రయివేట్ వివక్ష కాకుండా ప్రశాంతంగా అందరు ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా పంపి పరీక్షల నిర్వహణ వివాదరహితంగా నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

ఎహెచ్‌ఎగా సరస్వతిశ్వేత బాధ్యతలు

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని అయ్యవారిపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలో ఎహెచ్‌ఎగా సరస్వతి శ్వేత సోమవారం బాధ్యతలను చేపట్టారు. ఎంపిడిఒ అబ్దుల్ కలాం ఆజాద్‌ను కలిసి బాధ్యతల స్వీకరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం అయ్యవారిపల్లి రైతు భరోసా కేంద్రంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశు వైద్యాధికారుల, ఉన్నతాధికారుల సూచనలు, ఆదేశాలను పాటిస్తూ అయ్యవారిపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని పాడి రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. పాడి రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులకు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేస్తానన్నారు. తమ రైతు భరోసా కేంద్రం పరిధిలోని పాడి పశువుల ఆరోగ్య సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-కొడవలూరు : రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కొంత మంది అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. నార్తు రాజుపాలెం గ్రామపంచాయతీ నుంచి సుమారు 300 మంది కార్యకర్తలతో అనేకమంది టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లవేళలా అండదండగా ఉంటాను, కింది స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసుకుంటూ, బాబుని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానన్నారు. మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, దిలీప్‌కుమార్ రెడ్డి, ఇరువూరు వెంకురెడ్డి పాల్గొన్నారు.

స్వరాజ్ మజ్దా వాహనం వేలం

ప్రజాశక్తి -నెల్లూరు : జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వారి కార్యాలయంలో గల వాడుకలో లేని స్వరాజ్ మజ్దా వ్యాను (ఎ సి) ఎ . పి 13 ఎన్ 2797 మోడెల్ (2008) వాహనాన్ని యథాస్థితిలో వేలం వేయనున్నట్లు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.సదారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వతేదీ ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ప్రాంగణంలో గల జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో వేలం పాట జరుగుతుందన్నారు. ఈ వేలం పాటలో పాల్గొనువారు ధరావత్తు సొమ్ము రూ.25వేలు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి నెల్లూరు వారి పేరున డిమాండ్ డ్రాఫ్టు రూపంలో 6వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా కార్యాలయంలోని ఆడియో వీడియో సూపర్‌వైజర్‌కు అందజేసి తగు రశీదు పొందాలన్నారు. ధరావత్తు చెల్లించిన వారు వేలంలో పాల్గొనుటకు అర్హులని, వివరాల కోసం ఫోన్ 9618432664 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. వేలం పాటలో వాహనమును దక్కించుకున్నవారు అదే రోజు పూర్తి నగదు మొత్తంతో పాటు 18 శాతం జిఎస్‌టితో కలిపి చెల్లించి వాహనం స్వాధీనం చేసుకోవాలని, మిగిలిన వారికి ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లిస్తామన్నారు.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, గూడూరు

I.A.No.319/2019	I.A.No.320/2019	I.A.No.321/2019
O.S.No.113/2018	O.S.No.113/2018	O.S.No.113/2018

Between :
ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, పొదలకూరు బ్రాంచ్,
(Rep.by its Branch Manager) ... వాది
And
1. లేట్ **ఉప్పలమర్తి చిన్న మస్తాన్ రెడ్డి**
2. **U.పెంచలరెడ్డి**
3. **ఉప్పలమర్తి హారతి**
4. **M.మౌనిక** ... ప్రతివాదులు

ప్రతివాదులకు నోటీసు

R3. **ఉప్పలమర్తి హారతి,** C/o G.రామ్మూర్తి నాయుడు, Lic Agent, D.No.26-13-288, సాయిబాబా టెంపుల్ బ్యాక్ సైడ్ రోడ్డు, బి.వి.నగర్, నెల్లూరు, SPSR నెల్లూరు జిల్లా.
R4. **M.మౌనిక** C/o G.రామ్మూర్తి నాయుడు, Lic Agent, D.No.26-13-288, సాయిబాబా టెంపుల్ బ్యాక్ సైడ్ రోడ్డు, బి.వి.నగర్, నెల్లూరు, SPSR నెల్లూరు జిల్లా.

పై కోర్టులో వాది మీ మీద బాకీ నిమిత్తము దావా వేయగా, దీనిలో ప్రతివాదులకు నోటీసు నిమిత్తము **27-03-2024** (బుధవారం) తేదికి వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని మీ తరపు లాయర్ పై కోర్టులో **ఉదయం 10.30 గంటలకు** పై తేదీన హాజరు కావలయును. లేని యెడల మీ మీద పరోక్ష తీర్మానము జరుపబడును.

పొదలకూరు
04-03-2024

ఇట్లు
కె.నరేష్
వాదితరపు న్యాయవాది
సెల్ నెం.**9440110647,**
Bar Council No.AP/3762/1999

IN THE HON'BLE COURT OF THE IVTH ADDL. DISTRICT JUDGE CUM SC & ST COURT AT SRIKAKULAM
O.S 31/2022

BETWEEN:
GOLIVI BHADRAMMA @ BHAVANI ...PLAINTIFF
AND
SADHU VENKATAPPADU & 44 OTHERS .... DEFENDANT

Notice to Defendent No.24
Jeeni Eswaramma, W/o Somasundaram, Aged :51 years, Flat No: 301, Srisakti Sai Residency, Ramamurty Nagar, NELLORE.

NOTICE
పై నెంబరు దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ Honourable 4th Addl. District Judge cum SC & ST Court, Srikakulam వారి ఆర్డర్ ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు దావాలో మీకు ఎటువంటి అభ్యంతరములు వున్నా స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా గాని తే 14-03-2024 దిన ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

ఎన్. విజయకుమార్
వి.యస్. శ్రీనివాసరావు
ఎ. అప్పలరాజు
అడ్వకేట్స్, శ్రీకాకుళం.

పాస్‌పోర్ట్ పోయినది

షేక్.రబ్బాని, తండ్రి లేట్ **షేక్.బషీర్ అహ్మద్,** డోర్ నెం.21/61, కామాటివీధి, జెండాచెట్టు ఎదురు, నెల్లూరు నగరం-524001, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. నాకు **A3610182 నెంబరు గల పాస్‌పోర్టు** ఉంది. నేను నెల్లూరు నగరంలోని జెండావీధిలో గల జెరాక్స్ సెంటర్‌కు వెళుతుండగా మార్గమధ్యలో నా పాస్ పోర్టు పోయినది. ఎవ్వరికైనా దొరికినచో పై అడ్రస్సుకు తెలియజేయగలరు.

ఇట్లు
షేక్.రబ్బాని
సెల్: **9963080755**

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) : TIRUPATI
O.S. No. 69/2023
Abbavaram Sabitha ...Plaintiff
Vs.
S. Venkata Dayakar Reddy
Alias S.V. Dayakar Reddy & Others ...Defendants

SUMMONS TO THE DEFENDANT NO.1
D1) S. VenkataDayakar Reddy alias S.V. Dayakar Reddy S/o. S.V. RamanaReddy, aged about 60 years, D.No. 1-16-16, Nallamalapuvari Street, Kavali Town, Nellore District.
Please take notice that the Plaintiff has filed the above case against you and others for declaration of title of suit schedule property etc., The above case is posted for your appearance on **20-03-2024.** If you fail to appear on that day by 10.30 a.m., either in person or through advocate,the matter will be proceeded in your absence.
Hearing Date :20-03-2024.
K.KRANTHI CHAITANYA
ADVOCATE, TIRUPATI,
Cell no.9912220044

మాట్లాడుతున్న తహశీల్దార్ విజయశ్రీ

బూత్‌లెవల్ అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-కోవూరు

బిఎల్ఒ వారి పరిధిలో వచ్చిన క్లైమ్ల పరిష్కారంపై ప్రత్యేక దష్టి సారించి ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలని తహశీల్దార్ విజయశ్రీ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ లెవల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన ప్రతి క్లైమును నిశితంగా పరిశీలించాలన్నారు. అదేవిధంగా వేరే ప్రాంతంలో ఓటు ఉన్నా కూడా మరలా కొంతమంది కొత్త ఓటు కోసం నమోదు చేస్తున్నారని, అటువంటి విషయాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు వహించాలన్నారు. వేరే ప్రాంతంలోని ఓటును ప్రస్తుతం వారు నివశిస్తున్న ప్రాంతానికి మార్చుకోవాలంటే ఫారం-8ను ఉపయోగించుకునేలా వారిలో అవగాహన పెంచాలన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఒల వారీగా క్లైమ్లపై సమీక్షించారు. ఈ సమీక్షలో డిప్యూటీ తహశీల్దార్ ఇలియాజ్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్లు మధుసూదన్‌రావు. రవికుమార్, ఆర్వా రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లావ్యాప్తంగా నేటి నుంచి వేరుశనగ సేకరణకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు కలెక్టర్ హరి నారాయణన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ వారి చాంబర్లో కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4273 ఎకరాల్లో వేరుశనగ పంటను రైతులు సాగు చేసి ఉన్నారన్నారు. ప్రభుత్వం వారి నాణ్యత ప్రమాణాలు మేరకు ఒక క్వింటాకు రూ.6377 కనీస మద్దతు ధరగా ప్రకటించినట్లు

మాట్లాడుతున్న కలెక్టర్

తెలిపారు. ప్రతి రైతూ భరోసా కేంద్రం పరిధిలో వేరుశనగ పంట మార్కెట్ ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువ ఉన్నచో మార్క్ ఫెడ్ ద్వారా వేరుశనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్ట నున్నట్లు తెలిపారు. వేరుశనగ రైతులందరూ నేటి నుంచి ఈనెల 25 వరకు సిఎం యాప్‌లో గాని, రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి గాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సమావేశంలో మార్క్ ఫెడ్ డిఎం పవన్ కుమార్, డిఆర్ డిఎ పీడీ సాంబ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డిసిఒ సుధా భారతి, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

సైడ్ కాలువలు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

స్థానిక సండే మార్కెట్ లైన్, లీలామహల్ సర్కిల్, గాంధీ బొమ్మ సెంటర్‌లోని సిమెంట్ రోడ్లు ఏర్పాటుకు ముందు కట్టాల్సిన సైడ్ కాలువలు, డ్రెయినేజీ వ్యవస్థ గురించి మరిచారంటూ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ సోమవారం నెల్లూరు మున్సిపల్ కమిషనరేట్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా అభివద్ధికి ఆమడంత దూరంలో పడేసిన వైసిపి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలనగానే ఉన్న ఫలానా హడావుడి చేస్తుందన్నారు. విమర్శల అనంతరం హడావుడిగా రోడ్లేస్తున్నారన్నారు. అవగాహన లోపంతో ఈ మధ్య లీలా మహల్ సెంటర్లో, సండే మార్కెట్ సెంటర్లలో వేసిన రోడ్లు సైడ్ కాలువల నిర్మాణం జరగకుండా కనీసం డ్రెయినేజీ హోల్సుకు ఆప్షన్ కూడా వదలకుండా వేశారన్నారు. చిన్నపాటి వర్షాలకే చుట్టుపక్కల ప్రాంతాలన్నీ మునిగిపోయే పరిస్థితి ఉందన్నారు. ఏదేమైనా సైడు కాలువలను ఏర్పాటు చేయాలని కోరారు.

మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

మాట్లాడుతున్న ఎంఇఒ

ప్రజాశక్తి-కోవూరు

మండలంలో పోలింగ్ బూత్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనే మాట్లాడుతూ ప్రస్తుతం నాడు - నేడు ఎస్ఎంఎస్ ఖాతాల్లో ప్రభుత్వం నుంచి నిధులు రావడం జరిగిందని, ఆ నిధులతో పోలింగ్ బూత్లు ఉన్న పాఠశాలల్లో ఏమైనా మౌలిక వసతులు అసంపూర్తిగా ఉంటే అటువంటి వాటిపై ప్రత్యేక దష్టి సారించి వాటిని సకాలంలో పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ స్మార్ట్ టీవీలు, ఐఎఫ్పీలు ఉన్న పాఠశాలల్లో ప్రతి ప్రధానో పాధ్యాయుడు ఆర్ఎంఎన్ యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఇందులో స్మార్ట్ టీవీ ఐఎఫ్పీలు ప్రతి పాఠశాలలో ఎంతసేపు పనిచేశారో సులువుగా తెలుసుకునేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దష్టిలో పెట్టుకుని యాప్ల ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. అదేవిధంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వారి వారి పరిధిలో ఉన్న పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేపట్టేలా దష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా టోఫెల్పై కూడా విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధారాణి, వెంకటేశ్వర్లు నాయుడు. లక్ష్మీప్రసన్న, ప్రసాద్ రెడ్డి. శ్రీ హరిలు పలు సూచనలు చేశారు.



పరీక్ష అట్టను అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు పరీక్షసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం పాత బిట్రగుంట గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమిటీ చైర్మన్ మద్దులూరి ప్రసాదరావు ఆధ్వర్యంలో నెల్లూరుకు చెందిన గీతామయి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత తమ్మినేని పాండు ఆర్థిక సహకారంతో 400మంది విద్యార్థులకు పరీక్షల అట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జయమ్మ మాట్లాడుతూ గీతామయి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు నియోజక వర్గంలోని పిల్లలకు అందరికీ అందజేయడం అభినందనీ యమని ప్రశంసించారు.

పాఠశాల ప్రధానోపాధ్యా యులు కనకారావు మాట్లాడుతూ దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధికి విద్యాభివృద్ధికి కృషి చేసి జిల్లాలో పాఠశాలకు మంచి గుర్తింపు ఉపాధ్యాయుల సహకారంతో తీసుకురాగాలని తెలియజేశారు. సరస్వతీ నమస్తుభ్యం మండల కమిటీ చైర్మన్ ఎం.ప్రసాద రావు మాట్లాడుతూ దాతల సహకారంతో మండలంలోని పాఠశాల అభివృద్ధికి కృషి చేయగలమని తెలియజేశారు. కార్యక్రమంలో 20 కళాసంఘాల జిల్లా ఉపాధ్యక్షులు కే ప్రసాద్ రెడ్డి, మండల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

డిబిఎస్‌లో క్యాంపస్ సెలెక్షన్లు

సెలెక్టయిన విద్యార్థి, విద్యార్థునులు

ప్రజాశక్తి-కావలి

విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించిన ప్పుడే విద్యార్థికి ఉద్యోగ సాధన సులభమవుతుందని చెన్నయ్‌కు చెందిన ప్రముఖ బహుళ జాతీయ ఐటి కంపెనీ టెక్ మహేంద్ర హెచ్.ఆర్. మేనేజర్ వసంత్ పేర్కొన్నారు. సోమవారం డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో చెన్నయ్‌కు చెందిన ప్రముఖ బహుళ జాతీయ ఐటి కంపెనీ టెక్ మహేంద్ర నిర్వహించిన రెండు రౌండ్ల పరీక్షలలో 55మంది నాల్గవ సంవత్సరం విద్యార్థులు పాల్గొనగా వీరికి గ్రూప్ డిస్కషన్, హెచ్.ఆర్. ఇంటర్వ్యూ నిర్వహించి వారిలో 15 మంది విద్యార్థులను ఉద్యోగులుగా ఎంపిక అయ్యారని టెక్ మహేంద్ర హెచ్.ఆర్. మేనేజర్ వసంత్ తెలియజేశారు. ఈ ఎంపికైన అభ్యర్థులకు మంచి వార్షిక వేతనంతో నియామక పత్రాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా డి.బి.ఎస్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి.సుధీర్ నాయుడు మాట్లాడుతూ విద్యతో పాటు ఉద్యోగ కల్పన కూడా డి.బి.ఎస్.కే సాధ్యం అని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ డి.బి.ఎస్. కళాశాలలో మరిన్ని బహుళ జాతీయ కంపెనీలను ఆహ్వానించి విద్యార్థులకు ఉద్యోగ కల్పన చేయడమే కళాశాల ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎ.ఒ. జి.రమేష్ బాబు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి.సురేష్ కుమార్, డాక్టర్ శ్రీలత, ఎన్.వి.కిషోర్, అన్ని విభాగాల అధిపతులు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

మెతుకు రమేష్ మృతదేహానికి నివాళులు

ప్రజాశక్తి-బిట్రగుంటమహిళా నాయకురాలు మెతుకు రాజేశ్వరి భర్త మెతుకు రమేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో సోమవారం మరణించడంతో బోగోలు బజార్‌లోని వారినివాసంలో మెతుకు రమేష్ మృతదేహానికి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భగవంతుండు వారి కుటుంబానికి అండగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సురేష్, కృష్ణయ్య, కొండయ్య, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపికను అందుకుంటున్న దృశ్యం

ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత 2023 రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకున్న కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం భాస్కర్ రావును 91 ఫౌండేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దర్గామిట్ట వారు ఘన సన్మానించారు.

ఈ సందర్భంగా 91 ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మేమందరం 1990-91 విద్యా సంవత్సరం దర్గామిట్ట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకున్నామన్నారు. మా మిత్రుడు భాస్కర్ రావు ఇంత గొప్ప స్థాయికి ఎదిగినందుకు చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో సురేష్, సుధా, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, కేశవ్, రమణ, రాజీ, దేవా, రవి తదితరులు పాల్గొన్నారు.

చిన్న సుబ్బలక్ష్మమ్మకు నివాళులు

ప్రజాశక్తి-సీతారామపురం : గుండుపల్లె సర్పంచ్ చప్పిడి తిరుపతిరెడ్డిని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పరామర్శించారు. సోమవారం చప్పిడి తిరుపతిరెడ్డి తల్లి చప్పిడి చిన్న సుబ్బలక్ష్మమ్మ ఉత్తరక్రియల్లో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చప్పిడి తిరుపతిరెడ్డికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు చింతమరెడ్డి సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, దుర్గా ప్రసాద్ యాదవ్, వెంకటసుబ్బారెడ్డి, మాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం:మండలంలోని గుండుపల్లి సర్పంచ్ చప్పిడి తిరుపతిరెడ్డి తల్లి చిన్న సుబ్బలక్ష్మమ్మ ఉత్తర క్రియల కార్యక్రమానికి సోమవారం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ చప్పిడి తిరుపతిరెడ్డికి ధైర్యం చెప్పి ఓదార్చి పరామర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరు రాజు, మాజీ సర్పంచ్ రేనాటి సుధాకర్‌నాయుడు, వైసిపి నాయకులు అబ్బిరెడ్డి, కల్లూరు రాజారెడ్డి, బేరి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.